ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 27 ఆగస్టు 2017 పేజీలు 16

రెండు చేతులా సంపాధనమే

రెవెన్యూ శాఖలో రాజ్యమేలుతున్న అవినీతి ● ఎన్ని చర్యలు తీసుకున్నా రాని మార్పు

ప్రతి పనికీ లెక్కగట్టి మరీ వసూళ్లు ● ప్రైవేటు వ్యక్తులచే దందా


అనిశా అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు

రెవెన్యూ శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది. కొందరు అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తూ వ్యవస్థను పూర్తిగా గాడితప్పించారు. జిల్లాలోని రెవెన్యూ విభాగం పరిధిలో వరుసగా చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలు, వెలుగుచూస్తున్న నిజాలే ఇందుకు అద్దంపడుతున్నాయి. శాఖలో సమూల మార్పులు తేవాలని ఒక వైపు జిల్లా పరిపాలనాధికారి రేవు ముత్యాలరాజు ఎంత ప్రయత్నిస్తున్నా, ఇంటి దొంగల భరతం పడుతున్నా కొందరు కాకలు తీరిన అధికారులు ఎవరేం చేస్తారులే అనే ధీమాతో వ్యవహరిస్తున్నారు.

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే

ప్రతినెలా ప్రజా ధనాన్ని వేతనంగా పొందుతూ సర్కారు భూములను కాపాడటంతోపాటు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన కొందరు మండల స్థాయి అధికారులు అక్రమాలకు పాల్పడుతుండటంతో రెవెన్యూ శాఖ మొత్తం అపకీర్తిని మూటగట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఒకప్పుడు ఎంతో గౌరవంగా ఉన్న అధికారుల పనితీరుపై నేడు ప్రజల్లోనూ పూర్తిగా నమ్మకం సన్నగిల్లుతోంది. చేయితడిపితే ఎంతటి పనైనా చిటికెలో అయిపోతుందన్న భావన కొందరిలో బలంగా నాటుకొంది. అందుకు తగ్గట్టుగానే బడాబాబులు, భూస్వాములతో జత కట్టి, అందినకాడికి దండుకొని రెవెన్యూ దస్త్రాలను తారుమారు చేసేందుకు సైతం అధికార గణం వెనుకాడని వైనం విస్తుగొలుపుతోంది.

- శనివారం బాలాయపల్లి తహశీల్దారు రాంబాబు ఓ రైతు నుంచి పట్టాదారు పాసుపుస్తకం కోసం రూ. 30వేల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖకు నేరుగా దొరికిపోయారు.
- జిల్లా భౌగోళిక విస్తీర్ణం 13.70 లక్షల హెక్టార్లు. ఇందులో అసైన్డ్‌భూములు 2.5లక్షల హెక్టార్లు, అటవీశాఖకు చెందినవి 2.62 , సాగులేనివి 1.38 లక్షల హెక్టార్లుగా అధికారిక లెక్కలు చెబుతున్నాయి.
- జిల్లాలో ఇప్పుడిప్పుడే పారిశ్రామికీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. దీనికి తోడు సిలికా, మైకా, క్వార్ట్జ్, గులక, ఇసుక, పల్స్‌ఫర్ తదితర అపారమైన ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి.
- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ... మిగతా 13లో

భళా ..చెంచయ్యా!

అనిశా వలలో బాలాయపల్లి తహశీల్దారు

పట్టాదారు పుస్తకం కోసం లంచం డిమాండు

రైతు నుంచి రూ.30వేలు తీసుకుంటూ దొరికిన అధికారి

బాలాయపల్లి, న్యూస్‌టుడే

పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వడానికి రూ. 30 వేలు లంచం తీసుకుంటూ తహశీల్దారు అనిశాకు పట్టుబడ్డారు. గిరిజన పేద కుటుంబీకుని ముక్కు పిండాలని భావించిన అధికారి చివరికి అనిశాకు దొరకడం స్థానికంగా కలకలం రేపింది. బాలాయపల్లిలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని గొట్టికాడు గిరిజన కాలనీకి చెందిన అద్దూరు చెంచయ్య తల్లి రాజమ్మకు ఐదెకరాల అసైన్మెంటు భూమికి వన్- బీ ఉంది. ఈ భూమికి సంబంధించి ఈ- పాసు పుస్తకం కావాలని మీ-సేవలో దరఖాస్తు చేసుకున్నాక చెంచయ్య తహశీల్దారు రాంబాబును ఆశ్రయించారు. పాసు పుస్తకం ఇవ్వడానికి రూ. 50 వేలు డిమాండు చేసిన తహశీల్దారు చివరికి రూ.40 వేలకు ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. ఇందులో మొదట పుస్తకాలు సిద్ధం చేయడానికి రూ.30 వేలు ఇచ్చి అవి వచ్చాక మిగతా ... మిగతా 13లో


తహశీల్దారు రాంబాబు నుంచి వివరాలను రాబడుతున్న అనిశా అధికారులు (అంతరచిత్రం) బాధిత రైతు చెంచయ్య


నెల్లూరు: బాలాజీ నగర్‌లో యాదల మురళి మిత్ర బృందం ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వరుని రూపంలోని గణనాథుడు

మరిన్ని చిత్రాలు 16

గుబులు.. గుబులుగా...!



నేడు ఎమ్మెల్యేల రెండో విడత విచారణ

కొత్త ప్రశ్నలు సిద్ధం

ముగింపా ? కొనసాగింపా?

ముందు రోజు ఆ 'ఇద్దరి' ఎంక్వయిరీ వెనుక ఆంతర్యం ఏమిటి?



ఈనాడు-నెల్లూరు

అదే కేసు.. వారే ఎమ్మెల్యేలు. విచారణ నిర్వహించే గది మారలేదు. విచారించే పోలీసు అధికారిలో మార్పు లేదు. ఏదో తెలియని ఆందోళన. ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ. కేసు ముగింపు ఎలా ఉంటుందోనన్న విషయమై ఊహాగానాలు.. కేసును విచారిస్తున్న పోలీసుశాఖలోని సిబ్బందికి సైతం అంతుపట్టని ముగింపు. అన్నిటికీ మించి నాలుగు రోజులు పోలీసులు ఏం చేశారు? క్రికెట్ బెట్టింగ్ కేసులో ఉచ్చు బిగిస్తున్నారా? కేసులో విచారణకు హాజరుకానున్న ఇద్దరు ఎమ్మెల్యేల వ్యూహం ఏంటి? పోలీసులు ఏం చేయనున్నారు? కేసును మరింత పొడిగిస్తారా? ఇంతటితో ముగిస్తారా? తదనంతర పరిణామాలు ఏంటి? ఇన్ని సందేహాలు ముసురుకున్నాయి. వీటన్నిటి నడుమ ఆదివారం పోలీసు విచారణ జరగనుంది.

బెట్టింగ్ కేసుకు సంబంధించి గత మంగళవారం మొదటి సారి ఇద్దరు ఎమ్మెల్యేలను ... మిగతా 2లో

పోలీసుల ఎదుటకు రెండోసారి

బెట్టింగ్ కేసులో పోలీసులు జారీ చేసిన సీఆర్‌పీసీ సెక్షన్ 160 కింద విచారణ ఎదుర్కొంటున్న నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పట్టణ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్‌లు నేడు మరోసారి జిల్లా పోలీసు కార్యాలయానికి రానున్నారు. గత మంగళవారం మొదటిసారి విచారణకు హాజరైన ఎమ్మెల్యేలను పోలీసులు అనేక ప్రశ్నలు సంధించారు. వాటికి ఎమ్మెల్యేలు ఇద్దరూ సంబంధం లేదనే సమాధానం ఇచ్చారు. గ్రామీణ ఎమ్మెల్యేకు 12 ప్రశ్నలు వేశారు. ప్రధానంగా కృష్ణ సింగ్‌తో ఉన్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి పోలీసులు ప్రశ్నించారు. మొత్తం వ్యవహారాన్ని వీడియో రికార్డింగ్ చేయించారు. ఆర్థిక లావాదేవీలు.. ఫోన్ సంభాషణల చుట్టూనే పోలీసు విచారణ కొనసాగింది. ఇదే సమయంలో గ్రామీణ ఎమ్మెల్యేకు సంబంధించి బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, ఎల్ఎస్ఆర్(లేబూరి శ్రీధర్‌రెడ్డి)లతో ఉన్న సంబంధాల గురించి పోలీసులు ప్రశ్నించారు. మొత్తం సమాధానాలను వీడియో తీయించారు. వాంగ్మూలాన్ని నమోదు చేసి.. సంతకాలు చేయించుకున్నారు. ఇదే తీరులో పట్టణ ఎమ్మెల్యేకు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేశారు. ఇద్దరికీ కొన్ని ప్రశ్నలు ఒకే విధంగా ఉన్నాయి.

గుబులు.. గుబులుగా ...!

(మొదటిపేజీ తరువాయి) విచారించారు. ఆదివారం రెండో విడత విచారణ జరగనుంది. గత విచారణలో భాగంగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు తమ ప్రమేయం ఎంతమాత్రం లేదని ఎమ్మెల్యేలు సమాధానం చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలను సేకరించటంపైనే పోలీసులు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు.

● నేడు జరగనున్న విచారణ వాటికి కొనసాగింపుగా ఉంటుందని తెలుస్తోంది. పోలీసులు గతంలో వేసిన ప్రశ్నలకు.. ఎక్కువ వాటికి కాదనే సమాధానాన్నే ఇచ్చారు. దీంతో వాటికి సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు. నాలుగు రోజులుగా పోలీసు యంత్రాంగం మొత్తం గతంలో వేసిన ప్రశ్నలకు సంబంధించి సమాచారాన్ని తెలుసుకోవటం.. వీలైనంత మేరకు ఆధారాలను చూపటానికే ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో వేసిన ప్రశ్నల్లో కొన్నింటికి ఆధారాలను చూపుతూ.. ఇరికించే విధంగా ప్రశ్నలు ఉండే అవకాశం ఉందని సమాచారం. వీటితో పాటుగా కొన్ని కొత్త ప్రశ్నలు వేయనున్నట్లు సమాచారం. ఆదివారం జరిగిన విచారణను బట్టి తదుపరి వ్యూహం ఉంటుందని తెలుస్తోంది. గతంలో మాదిరి అదనపు ఎస్పీ(పరిపాలన) శరత్‌బాబు విచారణ చేపట్టనున్నారు.

● ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం సన్నద్ధమైంది. విచారణ నేపథ్యంలో జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందితో శనివారం రాత్రి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం అనుసరించాల్సిన వ్యూహం గురించి అందులో చర్చించినట్లు తెలిసింది. ఇద్దరు ఎమ్మెల్యేలపై ప్రశ్నలకు సంబంధించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

పోలీసులు చూపే ఆధారాలు ఏంటి?

కృష్ణసింగ్‌తో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మాత్రమే గతంలో పోలీసులు ప్రశ్నించారు. వాటికి సంబంధించి పోలీసుల దగ్గర ఉన్న ఆధారాలు ఏంటి? ఇది అందరిలో రేకెత్తుతున్న ఉత్కంఠ. కృష్ణసింగ్‌తో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని చెప్పిన తర్వాత.. మళ్లీ ఎలాంటి ప్రశ్నలను పోలీసులు సంధిస్తారు? గతంలో వేసిన ప్రశ్నలకు కొనసాగింపుగా.. వాటి నుంచి వచ్చిన అనుబంధ ప్రశ్నలు.. పోలీసుల దగ్గర ఉన్న ఆధారాలను చూపెడుతూ నేడు విచారణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆదివారం ఉదయం 11 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో విచారణ మొదలుకానుంది. గతంలో గంట వ్యవధి చెప్పిన పోలీసులు.. ఆదివారం మాత్రం ఎంత వ్యవధి పడుతుందనే దానిపై స్పష్టత ఇవ్వలేదు.

● ఆదివారం విచారణ జరిగిన తీరును పరిగణనలోకి తీసుకున్న తర్వాత పార్టీ పరంగా ఎలాంటి ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలనే దానిపై వ్యూహాన్ని రూపొందించే పనిలో వైకాపా నాయకులు ఉన్నారు. ఆదివారం ఇద్దరు ఎమ్మెల్యేలను విచారణకు పిలవనున్నారు. ఈ సమయంలో పోలీసులు బెట్టింగ్ కేసులో ఇప్పటికే గేమింగ్ చట్టం కింద అరెస్టు చేసిన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, ఎల్‌ఎస్‌ఆర్‌లను శనివారం కొద్దిసేపు విచారణ కోసం పిలిచినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మంగళవారం నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని విచారించే సమయంలో ప్రధానంగా శ్రీకాంత్‌రెడ్డి, ఎల్‌ఎస్‌ఆర్ గురించే ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఇద్దరినీ విచారణకు ముందు రోజు శనివారం పోలీసులు పిలిపించటం గమనార్హం. ఇద్దరిని ఎంత సేపు విచారించారనే దానికంటే.. ఏం ప్రశ్నలు అడిగారనే దానిపై ఆసక్తి నెలకొంది. అయితే, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్‌ఎస్‌ఆర్‌లు మాత్రం తమను పోలీసులు అసలు పిలవలేదని చెప్పటం ఆసక్తి కలిగిస్తోంది. పోలీసులు విచారణకు పిలిచినట్లు చెబుతుంటే శ్రీకాంత్‌రెడ్డి మాత్రం తనను ఎవరూ విచారణకు పిలిపించలేదని చెప్పారు. ఎల్‌ఎస్‌ఆర్ కూడా ప్రత్యేక పూజ కోసం శ్రీకాళహస్తికి వెళ్లి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత తిరిగి వచ్చినట్లు చెప్పారు. దీంతో ఇద్దరి విచారణకు సంబంధించి పోలీసుల నుంచి.. ఇదే సమయంలో సంబంధిత వ్యక్తుల వివరణ భిన్నంగా ఉంది. దీని వెనుక వ్యవహారం ఏంటనే దానిపై ఆసక్తి నెలకొంది. ఎమ్మెల్యేల విచారణకు సంబంధించి ఇద్దరి నుంచి పోలీసులు ఏమైనా సమాచారం సేకరించారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎంసెట్‌లో మంచి ర్యాంకులే లక్ష్యంగా కృషి చేయాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టరు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పోటీ పరీక్షలలో దీటుగా రాణించేలా, ఎంసెట్‌లో మంచి ర్యాంకులే లక్ష్యంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు ఆదేశించారు. ఈ శనివారం సాయంత్రం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని 13 రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపళ్లతో ఆయన సమీక్షించారు. జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ విద్యార్థుల చదువులో ప్రగతిపై ఆరా తీశారు. ఒక్కో కళాశాల విద్యార్థుల తీరుతెన్నులపై సమీక్షించారు. గత రెండు, మూడు ఏళ్ల ఫలితాలను పరిగణలోకి తీసుకొని ఈ ఏడాది ఫలితాలు మెరుగ్గా సాధించాలని, అందుకు తగ్గ ప్రణాళికలను ఆయన వివరించారు. సోషల్ వెల్ఫేర్ కింద 10, ట్రైబల్ వెల్ఫేర్ కింద 2, మరో ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వారాంతపు పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు మధుసూదన్‌రావు, ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలల డీసీవో హేమలత, ఐటీడీఏ పీవో కమలాకుమారి, కోఆర్డినేటర్ బలరామిరెడ్డి, కన్సల్‌టెంట్ డీవీ రావు, రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో వనం-మనం విజయవంతం : కలెక్టర్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు ఆదేశించారు. శనివారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లాస్థాయి సామాజిక అటవీశాఖ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది వనం-మనం కార్యక్రమంలో సాధించిన ప్రగతి ఆధారంగా అన్ని శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి ఈ ఏడాది లక్ష్యాలను నిర్దేశించాలని అన్నారు. గతనెల జులై 1న వనం-మనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రతి శనివారం 19 వారాల పాటు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి శాఖలవారీగా నిర్ణయించిన లక్ష్యాలను సాధించాలని, అన్ని శాఖలు తమ లక్ష్యాలను తయారు చేసి ఈనెల 31న జరిగే సమీక్షకు తనవద్దకు తీసుకురావాలని ఆయన కోరారు. ప్రతి శనివారం పాఠశాల విద్యార్థులకు వనం-మనం కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను దగ్గరలో ఉన్న నర్సరీల వద్దకు తీసుకెళ్లి వారికి పర్యావరణం, కాలుష్యం, సాయిల్ కన్సర్‌వేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆ శాఖ డీఎఫ్‌వో జీపీ ఆనందరావు, జడ్పీ సీఈవో వసుమతి, డీఆర్‌డీఏ పీడీ లావణ్యవేణి, ఐటీడీఏ పీవో కమలకుమారి, ఉద్యానవనశాఖ ఏడీ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఉద్యోగులు, తదితరులు.. వనం-మనం కార్యక్రమంపై సమీక్షిస్తున్న కలెక్టరు ముత్యాలరాజు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజు ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని కలెక్టరు క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు, నిర్వహణ, మౌలిక సదుపాయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, గ్యాసు సదుపాయం, మరుగుదొడ్లు ఉండేలా చూడాలన్నారు. నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కేంద్రానికి విద్యుత్ సౌకర్యం తప్పనిసరని, ఇంకా ఏవైనా కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం లేకపోతే సెప్టెంబరు 15వ తేదీలోపు కనెక్షన్‌లు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐసీడీఎస్ అధికారిణి ప్రశాంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మనుబోలుపాడులో క్షయ పరీక్షలు

మనుబోలుపాడు(దగదర్తి), న్యూస్‌టుడే : మండలంలోని మనుబోలుపాడులోని వ్యాధిగ్రస్థులను జిల్లా క్షయ నివారణాధికారి వెంకటప్రసాద్ శనివారం పరిశీలించారు. గ్రామంలో వారం రోజులుగా ప్రజలు గొంతు పక్కన ఏర్పడిన గడ్డలతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి చుట్టుపక్కల వారికి వ్యాపించడంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో డీఎంహెచ్ఓ వరసుందరం గురువారం వ్యాధిగ్రస్థులను పరిశీలించారు. ఆయన ఆదేశాలతో శనివారం జిల్లా క్షయ నివారణాధికారి వెంకటప్రసాద్, సిబ్బందితో వచ్చి వ్యాధిగ్రస్థులను పరీక్షించారు. గ్రామంలో 12 మందికి మెడ భాగంలో టి.బి. గడ్డలు ఉండడం గుర్తించారు. వారి నమూనాలు సేకరించి పరీక్ష నిమిత్తం ఒంగోలులోని రిమ్స్ అస్పత్రికి పంపనున్నట్లు తెలిపారు. ఫలితాలు వచ్చిన తరువాత కారణాలు వెల్లడిస్తామని చెప్పారు. 12 మందికి క్షయనివారణ మందులను పంపిణీ చేశారు. గేదె పాలు మరగ కాయకుండా తాగిన వారికి ,వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో ఈ వ్యాధి ఉన్నట్లు చెప్పారు. పాల నమూనాలు సేకరించి పరీక్షకు పంపాలని పశువైద్యాధికారికి కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో బుచ్చి టి.బి వైద్యాధికారి రామకృష్ణ, క్షయ నివారణ సిబ్బంది, తురిమెర్ల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న క్షయ నివారణ అధికారి

అటవీశాఖ జిల్లా అధికారిగా రామ్మోహన్‌రావు

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: జిల్లా అటవీశాఖాధికారిగా రామ్మోహన్‌రావు నియమితులయ్యారు. ప్రస్తుతం ఒంగోలు సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వో మహబూబ్‌భాషా ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గుంటూరు సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వోగా పనిచేస్తున్నా ఐఎఫ్ఎస్ అధికారి రామ్మోహన్‌రావును జిల్లా అటవీశాఖ(టెరిటోరియల్) విభాగం డీఎఫ్‌వోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన ఈనెల 28వ తేదీన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

- జిల్లా సామాజిక వనవిభాగం(సోషల్ ఫారెస్ట్) డీఎఫ్‌వోగా రవిశంకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కడపజిల్లా ప్రొద్దుటూరు టెరిటోరియల్ డీఎఫ్‌వోగా పనిచేస్తూ జిల్లా సోషల్‌ఫారెస్టు డీఎఫ్‌వోగా ఈయన వస్తున్నారు.

నవోదయలో సకల సౌకర్యాలు



లాంగ్‌జంప్ చేస్తున్న బాలిక.. విద్యార్థులకు పతకాలను అందజేస్తున్న దృశ్యం

కృష్ణాపురం(మర్రిపాడు), న్యూస్‌టుడే : మారుమూల ప్రాంతం అయినా జవహర్ నవోదయ విద్యాలయంలో సకల సౌకర్యాలున్నాయని ఉదయగిరి మెజిస్ట్రేట్ ఎం. శ్రీధర్ పేర్కొన్నారు. మర్రిపాడు మండలం కృష్ణాపురం విద్యాలయంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలను శనివారం ప్రారంభించేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కష్టపడే విద్యార్థులకే సీటు దొరుకుతుందన్నారు. విద్యాభ్యాసం చేస్తూ క్రీడల్లో కూడా జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ ఖోఖో ఆటగాడు వి. నవీన్‌కుమార్ మాట్లాడుతూ కష్టపడితే అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం కష్టమేమి కాదని తెలిపారు. ప్రారంభ వేడుకల్లో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. ప్రధానాచార్యులు రాజన్ మాట్లాడుతూ హైదరాబాద్ రీజియన్ పరిధిలోని 72 విద్యాలయాలకు సంబంధించి 471 మంది విద్యార్థులు పలు పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, పుదుచ్చేరి, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ పోటీలకు హాజరైనట్లు పేర్కొన్నారు. శనివారం నుంచి సోమవారం వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. అన్ని సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. కడప ప్రధానాచార్యులు కె. సురేష్‌బాబు, మర్రిపాడు ఎస్సై అబ్దుల్ రజాక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొలిరోజు విజేతలు వీరే..

నవోదయ విద్యాలయంలో శనివారం ప్రారంభమైన అథ్లెటిక్స్ పోటీలు తొలిరోజు హోరాహోరీగా సాగాయి. గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 100 మీటర్ల పరుగు పందెంలో ప్రసన్న(షిమోగా)ప్రథమ, రాహుల్(బళ్లారి) ద్వితీయ, ఆఫ్రిద్(పుదుచ్చేరి)తృతీయ, 400 మీటర్ల పరుగు పందెంలో ఆర్. గీతు (కొట్టాయం)ప్రథమ, యశస్విని(మైసూరు)ద్వితీయ, సుస్మిత(బళ్లారి) తృతీయ స్థానాలు సాధించారు. 600 మీటర్ల పరుగు పందెంలో పి.కె హర్షిత (షిమోగా) ప్రథమ, యశస్విని(మైసూరు) ద్వితీయ, గీతు(కొట్టాయం) తృతీయ స్థానాలు సాధించారు. అండర్-17 మూడువేల మీటర్ల పరుగు పందెంలో రాహుల్(బళ్లారి) ప్రథమ, శరత్(కొట్టాయం) ద్వితీయ, కుమార్‌శంకర్(ఆదిలాబాద్) తృతీయ, ట్రిపుల్ జంప్‌లో మణిశంకర్‌రెడ్డి(పుదుచ్చేరి)ప్రథమ, ఆదర్శ్(కొట్టాయం) ద్వితీయ స్థానాలు సాధించారు. జావలిన్‌త్రో, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలు కూడా జరిగాయి.

సమ్మె బాటలో విద్యుత్తు ఒప్పంద కార్మికులు

28న ఎస్ఈకి సమ్మె నోటీసు

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి విద్యుత్తు సంస్థలో కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తూ దుర్భరమైన జీవితం గడుపుతున్నారని యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ తెలిపారు. శనివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆ యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కాంట్రాక్టు కార్మికులు పాటుపడుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నా ప్రభుత్వం, యాజమాన్యం కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సుప్రీం కోర్టు సమానపనికి సమాన వేతనం ఇవ్వమని తీర్పునిచ్చినా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వానికి, యాజమాన్యానికి చలనం లేకపోవడం అన్ని కార్మిక సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈనెల 16న ట్రాన్స్‌కో సీఎండీ, 23న ఎస్‌పీడీసీఎల్ సీఎండీలకు సమ్మె నోటీసులు ఇచ్చామని 28న ఎస్ఈకు ఇవ్వబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని విద్యుత్తు కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ రాష్ట్రసహాయ కార్యదర్శి జీఎస్ బాబు, నాయకులు హజరత్‌వలి, రవీంద్ర,జి.సాయి విశ్వనాథ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు

ఘనంగా మదర్ థెరెసా జయంతి

కావలి పట్టణం: మదర్‌థెరెసా జయంతి వేడుకలను అభిమానులు, స్వచ్ఛంధ సంస్థలు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో థెరిసా విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ అధ్యక్షుడు దామిశెట్టి సుధీర్‌నాయుడు మాటాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కిషోర్, డైరెక్టర్ పాదర్తి నాగరాజు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్ పాల్గొన్నారు. ట్రంకురోడ్డులోని ఐదులాంతర్ల కూడలిలో థెరెసా విగ్రహానికి అనుమలశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కావలి



కలుగోలమ్మ ఆలయ ప్రాంగణంలో వినాయకుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు



కావలి: అన్నపూర్ణ వస్త్ర దుకాణాల సముదాయంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం



కావలి: దేవి థియేటర్ రోడ్డులో పూజలు అందుకుంటున్న వినాయకుడు



కావలి: లతా థియేటర్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం



రుద్రకోటగ్రామంలో సింహవాహనంపై కొలువు దీరిన గణనాథుడు

లంబోదరా నమో నమః

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు జరిగాయి. శుక్రవారం వరుణుడు ఆటంకపరిచినా భక్తులు వెనక్కు తగ్గకుండా వినాయక ప్రతిమలను ఏర్పాటుచేసి పూజలు చేశారు. గణపతి బొప్పా మోరియా అంటూ చిన్నా, పెద్దా అందరూ గణపతి నామంతో హోరెత్తించారు. 21 రకాల పత్రితో పూజలు చేశారు. శుభోదయ, అరుణోదయ, నవోదయ, అన్నపూర్ణ వస్త్ర దుకాణాల సముదాయాల్లో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వెంగళరావునగర్‌లో 100 అడుగులు, పోలీస్ క్వార్టర్లు వద్ద చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాతవూరులో రాక్‌స్టార్ వినాయకుడు భక్తులను ఆకట్టుకున్నాడు. పాతవూరు, వాయునందప్రెస్ వీధిలో వినాయక ఆలయాల్లో భక్తులు కిక్కిరిశారు. పాతవూరులో వినాయక ప్రతిమలను ఊరిగించి ఇంటింటా పూజలు చేశారు. కలుగోలమ్మ ఆలయం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన 20 అడుగుల రాతి వినాయక ప్రతిమ పట్టణంలోనే ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. లతా థియేటర్ సమీపం నుంచి ఆలయం వరకు భారీ విద్యుత్తు దీపాలంకరణ, ఆలయం చుట్టూ సినీ సెట్టింగ్‌లు, అడుగడుగునా వివిధ రూపాల దేవుళ్లు, వినాయకులు భక్తులను ఆకట్టుకున్నాయి. రాతి వినాయకుడ్ని 15 వేల మందికిపైగా శుక్రవారం రాత్రి దర్శించుకున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఇందిరానగర్‌లో మాజీ కౌన్సిలర్ గంధ ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

కావలి గ్రామీణం: వినాయక చవితి పండుగను గ్రామీణ ప్రాంతాల ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. రుద్రకోట గ్రామంలో గ్రామపెద్దలు, యువకులు కలసి వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కావలి గ్రామీణ సీఐ అశోక్ వర్ధన్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మలపెంట, గౌరవరం, అన్నగారిపాలెం, కొత్తసత్రం, చెంచుగానిపాలెం, చౌదరిపాలెం, తదితర గ్రామాల్లో గణనాథుడు విగ్రహాలను ఏర్పాటుచేశారు.

బిట్రగుంట: బోగోలు మండలంలో వినాయకచవితి వేడుకలు వైభవంగా జరిగాయి. శుక్రవారం మండలంలో ఇంటింటా విఘ్నేశ్వరుని మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో వినాయకచవితి జరుపుకున్నారు. బోగోలు, విశ్వనాథరావుపేట, నాగులవరం, తాళ్లూరు, బిట్రగుంట, ఎస్‌జీవీకండ్రిక, సుందరగిరివారికండ్రిక, జక్కేపల్లిగూడూరు, కడనూతల, అల్లిమడుగు, ఎస్వీపాళెం, జువ్వలదిన్నె, కోవూరుపల్లి, సీఆర్‌పాళెం, ఏనుగులబావి, ముంగమూరు, ఉమామహేశ్వరపురం పంచాయతీల్లో ఆలయాలు, ఇతర కీలకమైన కూడలిలో నిలువెత్తు విఘ్నేశ్వరుని విగ్రహాలు ఉంచి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బోగోలులోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న విఘ్నేశ్వరుని ఆలయంలో విశేషపూజలు విజయగణపతికి జరిగాయి. బోగోలు బృందావనంలో చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమం కోలాహలంగా సాగింది. బోగోలు విజయగణపతి ఆలయం వద్ద విద్యుత్తు దీపాలంకరణ కనువిందు చేసింది.

దగదర్తి: మండలంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యువకులు, పిల్లలు మండలంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని ప్రతి వీధిలో భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలను యువకులు ఏర్పాటు చేశారు.

అల్లూరు : మండల కేంద్రమైన అల్లూరులో వినాయకచవితి పండగ సందర్భంగా పలు వీధుల్లో గణనాథుని విగ్రహాలు ఏర్పాటుచేశారు.(పత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవం ఉల్లాసంగా యువకులు పాల్గొన్నారు. గృహాల్లో సంప్రదాయ పద్ధతుల్లో పత్రి తీసుకొచ్చి వినాయకునికి పూజలు నిర్వహించారు. మామిడి తోరణాలతో గృహాలు కళకళలాడాయి. బంధువులు రాకతో సందడి నెలకొంది.


తాటిచెట్లపాళెం(బిట్రగుంట) : బోగోలు మండలంలోని తాటిచెట్లపాళెం సముద్ర తీరంలో గణేశ విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు బిట్రగుంట ఇన్‌ఛార్జి ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం తాటిచెట్లపాళెం వద్ద విఘ్నేశ్వరుని విగ్రహాలు నిమజ్జనం చేసే సముద్ర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 పంచాయతీల్లో 80 శాతం విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేసుకుంటున్నారన్నారు. కావలి రూరల్, దగదర్తి, జలదంకి మండలాల్లోని గ్రామాల నుంచి వచ్చే విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పెద్దఎత్తున మహిళా భక్తులు సైతం సముద్ర స్నానం ఆచరించేందుకు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత చర్యలకు కావలి డీఎస్పీ రాఘవరావు, సీఐ అశోక్‌వర్ధన్, బిట్రగుంట ఎస్సై నాగభూషణం పోలీసు బందోబస్తు భారీగా సిబ్బందిని పంపుతున్నారన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

గణేష్ నిమజ్జనం పవిత్రంగా జరుపుకోవాలని ఇన్‌ఛార్జి ఎస్సై ఏ.శ్రీనివాసులు పేర్కొన్నారు. విఘ్నేశ్వరుని విగ్రహాలు ఊరేగించే వాహనచోదకులు మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్లతో రంగంలోకి దిగుతారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రమాదాలకు అవకాశం లేకుండా ఊరేగింపులు, నిమజ్జనం సమయంలో నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



బిట్రగుంట : ఉత్సాహంగా ఉట్టికొడుతున్న చిన్నారులు





బిట్రగుంట : కనువిందుగా విద్యుత్తు కాంతులు.. దగదర్తి : చిన్నారుల పూజలు







కావలి: ఇందిరానగర్‌లో గణనాథుడికి లడ్డూ అందజేస్తున్న దాతలు, లక్ష్మయ్య, రాజాబాబు, రంగయ్య, తదితరులు.. బిట్రగుంట : విఘ్నేశ్వరుని వేడుకల్లో యువకులు

తెరపై ఈనాడు

కావలి

మానస : ఫిదా
లత : అర్జున్‌రెడ్డి
స్రవంతి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

కావలి

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్‌బీఐ వద్ద ఉన్న కల్యాణ మండపంలో కావలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు జరుగుతుందని నిర్వాహకులు ఏవీఎస్ కృష్ణమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పట్టణంలోని వ్యాపారులంతా హాజరై అవగాహన పొందాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అల్లూరులో భారీ వర్షం

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో రెండు రోజులుగా భారీ వర్షం రావడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. మండలంలో స్వల్ప వర్షాలు వస్తున్నప్పటికీ భారీ వర్షం కురవకపోవడంతో భూగర్భజలాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. భారీ వర్షంతో కొంత వరకు ఉపశమనం కలిగింది. అల్లూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే రీతిలో వర్షం కురిసింది.

మురుగుకాలువలో చెత్త తొలగింపు

పట్టణంలోని ట్రంకురోడ్డులో మౌలాలి ఆసుపత్రి ఎదురు వీధిలో మురుగు కాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకెళ్లడం లేదు. దుర్గంధం వస్తుండడంతో ఇటుగా వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు 20వ తేదీన ప్రచురితమైంది. స్పందించిన పుర అధికారులు, సిబ్బంది కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించారు. దీంతో మురుగునీరు సక్రమంగా వెళుతోంది.



కాలువలో పేరుకుపోయిన చెత్త



తొలగించాక

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే...

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్లు

బోగోలు	: 9494295858
కావలి(పురపాలకం)	: 8500756423
కావలి(గ్రామీణం)	: 8008574974
దగదర్తి	: 9866132252
అల్లూరు	: 8008051666

-పాతవూరు, బాపూజీనగర్, వడ్డిపాలెం, న్యూస్‌టుడే: కావలి పట్టణం

సమస్య: పట్టణంలోని బాపూజీనగర్ ప్రధాన వీధి నుంచి పడమర వైపు వెళ్లే మొదిటి వీధిలో మురుగుకాలువ చెత్త, మట్టితో పూడుకుపోయింది. దీంతో మురుగునీరు సక్రమంగా వెళ్లడంలేదు. మురుగునీరంతా రోడ్డుపైకి చేరుతోంది. కాలువలో చెత్త, మట్టిని తొలగించాలి. **- కుమార్, స్థానికుడు**



సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్**

సమస్య: పట్టణంలోని మాసన థియేటర్ నుంచి వడ్డిపాలెం వెళ్లే వీధిలోని మురుగుకాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకెళ్లక దుర్వాసన వస్తోంది. ఏరోగాలు వస్తాయోనని భయంగా ఉంది. కాలువలో చెత్త తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చేయాలి. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**



సమాధానం: కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించేలా చూస్తాం. **-ఎ. వెంకటేశ్వర్లు, పుర కమిషనర్**

సమస్య: పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్‌కు ఉత్తరంగా ఉన్న మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. ఎక్కడి మురుగునీరు అక్కడే నిల్వ ఉంటుంది. వెంటనే కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి మురుగు నీరు సరిగా వెళ్లేలా చూడాలి. **- కిషోర్, స్థానికుడు**



సమాధానం : వెంటనే కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి మురుగునీరు సక్రమంగా వెళ్లేలా చూస్తాం. **-పుర కమిషనర్, ఎ.వెంకటేశ్వర్లు**

యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

రామ్మూర్తి పేట(కావలి పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని రామ్మూర్తిపేటలో ఛాలెంజ్ యూత్, జనస్నేహిత సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తిపేటలో వినాయక విగ్రహాన్ని 15 సంవత్సరాలుగా ఏర్పాటుచేస్తున్నామన్నారు. అందులో భాగంగా రెండేళ్లుగా వినాయకచవితి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కావలి రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాదాల్లో గాయాలపాలైన వారు రక్తం దొరకక అవస్థలు పడుతున్నారన్నారు. తమవంతుగా కొందరి ప్రాణాలైనా కాపాడాలనే ఉద్దేశంతో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 40 యూనిట్ల రక్తాన్ని ఇచ్చామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, శివ, ఖాదర్ బాషా, చాలెంజ్‌యూత్, జనస్నేహిత సేవా సమితి సభ్యులు హరినాధ్‌రెడ్డి, కె.హరీష్, అమర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, భార్గవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు: వైకాపా

రామమూర్తిపేట(కావలి పట్టణం), న్యూస్‌టుడే: తెదేపా పాలనలో మూడేళ్ల రాష్ట్రానికి ఒరిగిందేమీలేదని కావలి వైకాపా నాయకులు ఆరోపించారు. పట్టణంలోని రామ్మూర్తిపేటలోని వైకాపా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నేరవేర్చలేదన్నారు. నంద్యాల ఎన్నికల్లో వైకాపా గెలుపు ఖాయమన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెంకటనారాయణ మాట్లాడుతూ మూడేళ్ల తెదేపా పాలనలో తెదేపా నాయకులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారన్నారు. జన్మభూమి, నీరు చెట్టు పథకాలు తెదేపా నాయకులకు ఉపయోగపడ్డాయన్నారు. పక్కాఇళ్లు, పింఛన్ల మంజూరులో ఇష్టానుసారంగా మంజూరు చేశారన్నారు. వైకాపా అధినేత జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంతో మేలుచేస్తాయన్నారు. ఈనెల 29వ తేదీన జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలిలోని ఆర్‌ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో మధ్యాహ్నం 3గంటలకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యకర్తలు, బూత్‌కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు విష్ణువర్దన్‌రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జంపాని రాఘవులు, బోగోలు మండల వైకాపా కన్వీనర్ ఎం.వీరరఘు, చీదెళ్ల కిషోర్, మండల నాయకులు కృష్ణ, గిరి, కొమరరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చైనా ఉపరాయబారి తల్లికి పరామర్శ

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభాకర్‌నాయుడు ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చైనా ఉపరాయబారి బాలభాస్కర్ తల్లి బొడ్డు చిన్నమ్మను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పనబాక కృష్ణయ్య శనివారం పరామర్శించారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా పరిస్థితి విషమించడంతో ప్రభాకర్‌నాయుడు ఆసుపత్రికి తరలించారు. ఆమె స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ కావలిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. పట్టణంలో పందుల సమస్య నివారణకు పుర అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి, ఆత్మకూరి అనిల్, చింతాల వెంకట్రావు, ఇంటూరి శ్రీహరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నే అల్లుకుపోనా!



ఈ చిత్రం చూశారా? ఎంత అందంగా ఉందోనని మురిసిపోతున్నారు కదూ! నిజమే. ఇది అందమైన చిత్రమే. కానీ దీనివెనుక ప్రమాదం దాగుంది. పైగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇదో తీగ జాతీ మొక్క. ఇది రైళ్లకు విద్యుత్తు సరఫరా చేసే ఓహెచ్ఈ విద్యుత్తు శాఖ స్తంభానికి అల్లుకుంటుంది. ఇది నేరుగా తీగల వరకు వెళితే సరఫరాకు అంతరాయం కలుగుతోంది. దీంతో ఏవైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇదీ బిట్రగుంట రైల్వేస్టేషన్ యార్డులోని పరిస్థితి. పైగా పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. దీంతో విషపురుగులు సంచరించే అవకాశం ఉంది. స్టేషన్‌లో సిబ్బంది రాత్రిళ్లు విధులు నిర్వహిస్తుంటారు. వీరు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. **-బిట్రగుంట, న్యూస్‌టుడే**

నిర్లక్ష్య సిత్రం!

ఈ చిత్రం చూశారా? ఇదీ బిలకూటక్షేత్రం శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే కొత్తూరు-కొండబిట్రగుంట రోడ్డు. అధ్వానంగా తయారైంది. భారీవర్షానికి రోడ్డు అంచులు కోతకు గురైంది. ఈ కోత నడిరోడ్డుకు చేరింది. . దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యే అవశాం ఉంది. దీన్ని గమనించినవారు ఏవరో బండరాయికి ఎర్రటి వస్త్రం చుట్టి రోడ్డు కోసుకుపోయిన ప్రాంతంలో రెండువైపులా ఉంచి తాత్కాలిక చర్యలు చేపట్టారు. రాత్రిళ్లు వాహనయోదకులు, పాదచారులకు దగ్గరకు వచ్చే వరకు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. శాశ్వత ప్రగతి చేపట్టేలోపు తాత్కాలిక మరమ్మతులైనా చేస్తే ప్రమాదాలకు అవకాశం లేకుండా పోతోంది.



కొండబిట్రగుంట (బిట్రగుంట), న్యూస్‌టుడే

పుష్కరిణిలో మహిళల శ్రమదానం

కొండబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే: బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట పుష్కరిణిని బాగుచేసేందుకు ఉపాధి కూలీలు కంకణం కట్టారు. చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని పుష్కరిణి చుట్టూ పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. దీంతో ఈ మొక్కల ఆకులతో పుష్కరిణిలో చేరి నీరు కలుషితం అవుతుందని భావించారు. దీంతో వీరంతా శ్రమదానం చేసేందుకు నడుంబిగించారు. ఆరాధ్య దైవమైన శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి పుష్కరిణిలో నీరు పవిత్రంగా ఉండేందుకు ఉడతాభక్తిగా చేపట్టిన కార్యక్రమానికి భారీగానే మహిళలు కదిలారు. వారికి పురుషులు కూడా తోడవడంతో తొలగించిన వ్యర్థాలు బయటకు తరలించారు. శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి కొండ దిగువ ఈశాన్యంలో ఉన్న పుష్కరిణిలో కొండబిట్రగుంట మహిళలు (ఉపాధి కూలీలు) శనివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కొండబిట్రగుంట క్షేత్రస్థాయి సహాయకులు ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండ దిగువన పుష్కరిణి నాలుగెకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. పుష్కరిణిలో నీరు గ్రామ ప్రజలు, ఇతర భక్తులు పవిత్రంగా సేవిస్తారన్నారు. ఈ ఏడాది నెలన్నర నుంచి తరచూ కురుస్తున్న వర్షాలకు పుష్కరిణి లోతట్టు భాగంలో పిచ్చిమొక్కలు పెద్దఎత్తున పెరిగాయన్నారు. మరికొద్ది రోజుల్లో మరింత ఎదిగి ఆకులు రాలి పుష్కరిణిలోని నీరు కలుషితమయ్యే పరిస్థితులు ఉన్నాయని భావించి శ్రమదానంతో చక్కదిద్దాలని కొండబిట్రగుంట మహిళలు వందమందికి పైగా సమావేశమై తీర్మానించారన్నారు. అనుకున్నదే తడవుగా శనివారం ఉదయం వందమంది మహిళలు 15 మంది పురుషులు పుష్కరిణి లోతట్టు భాగంలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించే పని చేపట్టారు. వ్యర్థాలు తరలించారు. అవసరమైతే వచ్చే శనివారం కూడా శ్రమదానం చేసి పిచ్చిమొక్కలను తొలగిస్తామని వెంకటేశ్వర్లు 'న్యూస్‌టుడే'కి తెలిపారు.



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న మహిళలు



వ్యర్థాలు తరలిస్తున్న దృశ్యం

EENADU CLASSIFIEDS

THE Ec WAY CLASSIFIEDS

BIRTHDAY GREETINGS







AGRIBUSINESS

మా వద్ద మేలుజాతికి చెందిన ★ టేకు ★ ఎర్రచందనం ★ మలబారువేప ★ శ్రీగంధం మొక్కలు లభించును. ✆ 96188 93279, 85001 10456.

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

PACKERS & MOVERS

SRR Packers & Movers, House / Office Shifting..? Packing & Move to all Over India. Lorry Parcel Service Available. Cell : 95734 44666, 88974 44666, 0861-2355533

Rajesh International Packers & Movers. Household items shift with reasonable Rates, own vehicle with GPRS System. ✆ 90525 19561

Sri Sai Thirumala Pakers & Movers All over india. Mini Lorry Supplier specialist in House Hold Articles Paking & Shifting 100% care. ✆ 95509 93612

BEAUTY / PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీ పార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. ✆ 2347011

మయూరి బ్యూటీ పార్లర్ (స్త్రీలకు) టెక్కేమిట్ట, నెల్లూరు. స్థాపితం : 1982, 35వ వార్షికోత్సవం. బ్యూటీషియన్ కోర్సులు, వెయిట్ రిడక్షన్ ట్రీట్‌మెంట్లు డిస్కౌంట్‌లో ✆ 92464 33317, 93473 34224.

EDUCATION

గ్రూప్స్ JOB కావాలంటే IAS, గ్రూప్ I/II/IV VRO, VRA, SI, కానిస్టేబుల్స్, రైల్వేస్‌లో ఉద్యోగం 6 నెలల నుండి 12 నెలల ఆదర్శ లాంగ్‌టర్మ్ కోచింగ్ (ఆగష్టు 17 ఉ॥, 9 గం॥కు ప్రారంభం)తోనే సాధ్యం. ఆదర్శ VRC చాకలివీధి, నెల్లూరు. Cont: 93916 34466

HOME TUTIONS

శ్రీచరణ్ IIT అకాడమి. 1 to X, ఇంటర్, EAMCET, JEE, IIT, NEET & ఇంజినీరింగ్ subjectలకు మీ ఇంటి వద్ద/ మావద్ద సీనియర్లచే ర్యాంక్ గ్యారంటీ శిక్షణ. Cont: 99635 18004

FURNITURE & FURNISHING



REAL ESTATE

నెల్లూరులోని అన్ని లేఅవుట్స్ పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, B.B.నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన. ✆ 94409 34689, 97048 87789, 99896 07567

FLAT FOR SALE

Flat for Sale



నెల్లూరు మద్రాసు బస్టాండు దగ్గర జూబ్లీ హాస్పిటల్ వెనుక (రెడ్‌క్రాస్ రోడ్డులో) Pride Constructions వారి నిర్మాణంలో ఉన్న PRIDE GALAXY అపార్టుమెంట్ నందు 3 BHK, 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.

Cell: 94402 76429

HOUSE FOR SALE

3, 4వ మైలు రోడ్డులో & BV నగర్‌లో RTO ఆఫీసు దగ్గర 35L to 1.25 cr ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. Cont: 90109 37147

కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ 33 అం॥ ఈస్ట్ ఫేసింగ్ 2 BHK MIGలోని ఇల్లు రూ. 25 లక్షల లోపు అమ్మబడును. ✆ 91820 29392

LAND FOR SALE

NH5 ఫేసింగ్ (తూర్పు 600 అడుగులతో) జాతీయ వాలీబాల్ అకాడమీ ఓజిలి క్రాస్ రోడ్డు వద్ద 2 1/2 ఎకరముల పొలము అమ్మబడును. సంప్ర॥ ✆ 88868 99899

32 ఎ॥ కిన్నో ఆరేంజ్ తోట డైలీ ఫాం షెడ్ (50) ఫాం హౌస్, వర్కర్ క్వార్టర్స్, 2 బావులు, కాలువ ఫెన్సింగ్, కరెంట్, రోడ్డు కలవు. NH 44 నుండి 12 KM, జోగులాంబ గద్వాల జిల్లా నుండి 7 KM, Cell 9949789172, 9885904363.

PLOT FOR SALE

Nellore on highway besides GSR gardens, opp simhapuri hospital, eastfacing 23.5(185 sqryrds) ankana's for sale. Ph: 84640 86844, 88977 61287.

Nellore, Pottepalem, east facing site, 33.33(268 sqryrds) ankana's, vacant site, in primary residential area for sale. Ph: 84640 86844.

ఇస్కాన్‌సిటీ & కావేరి అవెన్యూ, గోమతి స్కూలు దగ్గర 33, 40, 50, 80, 100 అం॥గల స్థలాలు అమ్మబడును. Cont: 74166 72277

1) నెల్లూరు - కృష్ణపట్నంకి సెంట్రల్ లైటింగ్, 4 లైన్ల రోడ్డుకి అనుకొని మాదరాజుగూడూరు వద్ద 42 అం॥ 3 ప్లాట్లు (అం॥ రేటు) రూ॥ 1 లక్ష, (2) వెంకటాచలం మెయిన్ రోడ్డు అనుకొని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు ఎదురుగా 65 అం॥ల విస్తీర్ణంతో 2 ప్లాట్లు (అం॥ రేటు) రూ॥ 1 లక్ష అమ్మబడును. ✆ 98662 78525, 94907 78864

నెల్లూరు రైల్వే స్టేషన్‌కి కేవలం 7KM దూరంలో DTCP అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మబడును. లోను సౌకర్యం కలదు, అంకణం 35 వేలు. ✆ 91214 52347

LEASE

నవాబుపేట నరుకూరు రోడ్డులో రన్నింగ్ కండిషన్‌లో ఉన్న దాబ లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. 98491 68311, 89195 63439

TOLET

నెల్లూరు పెద్దాసుపత్రి ఎదురుగా ఇండియన్ గ్యాస్‌కు దక్షిణం సుమారు 1100 sft G.F & F.F ఆఫీసులకు, బ్యాంకులకు బాడుగకు ఇవ్వబడును. ✆ 83413 33056

COMMERCIAL

నెల్లూరు ఉయ్యాలకాలువ రోడ్డులో కమర్షియల్‌గా ఆఫీసులకు గాని, బిజినెస్ షాపులకు గాని, గ్రౌండ్ ఫ్లోరులో (40x14) 550 చదరపు అడుగులు. 2nd ఫ్లోరులో (40x30) 1200 చదరపు అడుగులు & (40x15) 600 చదరపు అడుగులు అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99499 39347, 93473 38779.

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

భద్రాచలం క్లోన్స్ : జామాయిల్, సవక క్లోన్స్, మలబారువేప, మునగ, ఎర్రచందనం, టేకు మొక్కలు నెల్లూరులో లభించును. ✆ 94907 85649

AUTOMOTIVE

VEHICLES FOR SALE

టాటా మ్యాజిక్‌లు కొనబడును. రికార్డ్ పోర్స్‌లో లేకపోయినా, బండి కండీషన్‌లో లేకపోయినా కొనబడును. ✆ 99636 35600, 94943 57348.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

First Flight Courier కం॥నికి ఏరియాలు వారిగా ఫ్రాంచైజీలు కావలెను. Nellore శ్రీనివాస అగ్రహారం Mini Bypass రోడ్, రాంమూర్తినగర్. ✆ 96768 68585/ 9000699952.

BUSINESS OFFER

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Wanted Investor for a Plastic Recycling & Product Design Company. Genuine People Contact: 91829 69576.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

గణేష్‌నాగ కుటీర పరిశ్రమ 23 వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం తయారు అయినవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. గుంటూరు. ✆ 95056 88898

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 99087 03866

శ్రీ వాసవి కుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతిబొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

FOR SALE



BUILDING & CONSTRUCTION

WATER PROOFING

మిలియన్ వేస్ వాటర్ ప్రూఫింగ్: స్లాబులు, వాటర్ ట్యాంక్స్, వాల్‌క్రాక్స్, బాత్‌రూమ్‌లు పగలగొట్టకుండా L&T టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో చెమ్మ నివారణకై. ✆ 88852 95989.

COMPUTER EDUCATION

INTERNET & EMAIL

HMC Fibernet, Purly Unlimited Plans : 4 mbps - 600/-, 7 mbps - 800/-, 10 mbps - 1100/- Only, 20 mbps, 50 mbps Lines Available. ✆ 86888 66669

EDUCATION

INDIA'S Leading Fire & Safety Institute offer courses Diploma, PG Dip., MBA, B.Sc., IOSH, NEBOSH Courses offered with 100% placement. Cont: 99899 06206

బొల్లినేని పారా మెడికల్ స్కూల్, కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రి, నెల్లూరు. 2017-18 బ్యాచ్‌కు 12 రకాల కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కనీస విద్యార్హత : ఇంటర్ Bi.P.C, M.P.C మరియు ఇతర కోర్సులు. కాల పరిమితి : 2 సంవత్సరములు మాత్రమే. డొనేషన్లు లేవు. ప్రభుత్వ ఫీజులు మాత్రమే. SC / ST / BC విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యము కలదు. అడ్మిషన్లకు ఆఖరి తేది 05-09-2017. ప్రిన్సిపాల్ ✆ 98484 97477

HEALTH CARE

PLASTIC SURGERY

డా॥ ఎస్.శిరీషా, M.S. (G.S.), M.Ch. (Plastic Surgery) ప్లాస్టిక్, కాస్మటిక్, బర్న్స్‌కి ఆపరేషన్లు చేయబడును. శిరీషా ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జరి క్లినిక్ ✆ 0877-2227444, 94902 08144.

CHEST PHYSICIAN

S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. డా॥ ఎస్.సుబ్బారావు, M.D. Chest శ్వాసకోశ వ్యాధుల నిపుణులు- వీడియో బ్రాంకోస్కోపి Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ✆ 0877-2254208, Cell: 94414 86168.

NUERO

డా॥ మహేశ్వర్‌రెడ్డి, న్యూరో సర్జన్‌గారిచే NTR వైద్యసేవ ఆరోగ్యశ్రీ EHS సౌకర్యముగల పేషెంట్లకు తలలో, మెదడులో గడ్డలకు Brain Tumour, తలలో నీరు Hydrocephalus కు నారాయణాద్రి హాస్పిటల్, తిరుపతినందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును. ✆ 90008 74270.

JOINT REPLACEMENT

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంభంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళవాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– కె.బాలబ్రహ్మం, పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరికరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్లు చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరికరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– కిల్లి లక్ష్మణ్, ఏరువాక కేంద్రం, విజయనగరం

తూపిలి తీరానికి పొరుగు జిల్లాల కళ

- కోలాహలంగా బారులుతీరిన వినాయక నిమజ్జనాలు
- భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు



తూపిలిపాళెం సముద్ర తీరంలో వినాయక ప్రతిమను నిమజ్జనం చేస్తున్న భక్తులు

తూపిలిపాలెం(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలంలోని తూపిలిపాలెం సముద్ర తీరం వద్ద వినాయక నిమజ్జనాల కోలాహలం శనివారం ఉదయం నుంచి మొదలైంది. సాయంత్రానికి వందలాది వాహనాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినాయక ప్రతిమలను భక్తులు ఇక్కడి సముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కోలాహలం ఏటా తొమ్మిది రోజుల పాటు కోలాహలంగా జరుగుతుంది. జిల్లాలోని వాకాడు, కోట, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు, సైదాపురం, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, అలాగే పక్క జిల్లా అయిన చిత్తూరు నుంచి వరదయ్యపాలెం, తిరుపతి, శ్రీకాళహస్తి, చిత్తూరు, పలమనేరు, కుప్పం, చంద్రగిరివంటి ప్రాంతాల నుంచి భక్తులు లారీల్లో వినాయక ప్రతిమలను పెట్టుకొని వచ్చి సముద్రంలో ప్రతిమలను నిమజ్జనం చేశారు. దాంతో చిట్టమూరు, వాకాడు ప్రాంతాల్లో గణేష్ మహరాజ్‌కు జై అంటూ నినాదాలతో హోరెత్తిపోతోంది. జనసంద్రం కనపడుతోంది. ఏటా ఇలా తొమ్మిది రోజుల పాటు ఈ ప్రాంతం అంతా పొరుగు మండలాల, జిల్లా ప్రాంతీయ భక్తులతో సందడిగా కన్పిస్తుంది.



నిమజ్జనానికి వెళుతున్న వినాయక ప్రతిమలు

మితిమీరిన వేగంతో వాహనాలు

తూపిలిపాలెం సముద్రం వద్దకు నిమజ్జనానికి వెళ్లే వాహనాలు రోడ్లపై మితిమీరిన వేగంతో పోతుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొత్తగుంట, వాకాడు ప్రాంతాల్లో మద్యం దుకాణాల వద్ద కొందరు వాహనాలు నిలిపి అక్కడ మద్యం తాగి వెళుతూ వేగంతో వెళుతున్నారని దాంతో భయంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వాహనాలు నడిపే వారిపై మద్యం నియంత్రణ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రాకపోకలకు రూటు మార్పు : సీఐ

తూపిలిపాలెం సముద్ర తీరం వద్ద వినాయక నిమజ్జనం ప్రాంతంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వాకాడు పోలీసు సర్కిల్ సీఐ ఉప్పాల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన తూపిలిపాలెం బీచ్ వద్ద నిమజ్జన ప్రాంతాలను పర్యవేక్షించారు. ఎస్ఐలు, కానిస్టేబుళ్లను బందోబస్తుకు నియమించినట్లు ఆయన విలేఖర్లకు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తీరంలో వినాయక నిమజ్జనాలు చేయవచ్చని, మద్యం తాగి సముద్రంలో దిగరాదన్నారు. మహిళలు ఆభరణాలు ధరించి రావద్దన్నారు. తీరం వద్దకు వెళ్లే రోడ్డు సింగల్ రోడ్డు కావడంతో వచ్చే వాహనాలు వాకాడు మీదుగా తూపిలి, వావిళ్లపాలెం గ్రామాల మీదుగా వెళ్లాలని, తిరిగి వెళ్లే వాహనాలు వాలమేడు, బాలిరెడ్డిపాళెం గ్రామాల మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎవరైనా అల్లర్లు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన అవసరం

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ (గూడ్స్ సర్వీస్ టాక్స్) పై ప్రతి వ్యాపారి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే అనీల్ కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని దర్గామిట్ట ప్రాంతంలో శనివారం జీఎస్టీ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ వల్ల పన్నులన్నీ ఒకే గొడుగు కిందకు వస్తాయన్నారు. ఈ కారణంగా వినియోగదారునికి మేలు కలగడమే కాకుండా వ్యాపారి సైతం ఎక్కడా వేర్వేరుగా పన్నులు చెల్లించాల్సిన పనిఉండదన్నారు. జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన కలిగించేందుకు, అవసరమైన సేవా కార్యక్రమాలను వ్యాపారులకు ఉచితంగా అందచేసేందుకు ఇటువంటి సేవా కేంద్రాలు ఏర్పాటు కావడం ఎంతో అభినందనీయమన్నారు. వ్యాపారులు జీఎస్టీపై అవసరమైన పరిజ్ఞానాన్ని ఈ కేంద్రాల ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్లు శ్రీహరి రెడ్డి, కేంద్రం నిర్వాహకులు శ్రీకాంత్, హరి, శరత్, దినేష్, వ్యాపారులు పాల్గొన్నారు.

క్రీడా దినోత్సవానికి ఆహ్వానం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 29వతేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పీవీ రమణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 16 సంవత్సరాలలోపు బాల బాలికలు కబడ్డీ, వాలీబాల్, హాకీ పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 28న ఏసీ క్రీడా మైదానానికి చేరుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు అదే రోజు సాయంత్రం బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ.	2780
సవర ధర	రూ.	22,240
వెండి కిలో	రూ.	42,000
వెండి గ్రాము	రూ.	42.00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు		
సన్నవి	రూ॥	2,000
పెద్దవి	రూ॥	4,000
పొదలకూరు		
సన్నవి	రూ॥	1,000
పెద్దవి	రూ॥	2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	83
రిటైల్	98
లేయర్	82
బ్రాయిలర్స్	137
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	162
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	93
లేయర్	82
బ్రాయిలర్స్	152
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	178
లేయర్ మాంసం	140

రెండు చేతులా సంపా'ధనమే'

(మొదటిపేజీ తరువాయి) పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలను నెలకొల్పాలంటే ప్రధానంగా భూములు అవసరం.

- భూములకు మంచి గిరాకీ ఏర్పడింది. ఒకప్పుడు ఎందుకూ పనికిరాకుండా ఖాళీగా ఉన్న భూములు నేడు రూ.లక్షలు పలుకుతున్నాయి.
- ఇదే రెవెన్యూ అధికారులకు వరంగా మారింది. దస్త్రాలను తమ ఇష్టమొచ్చినట్లు మార్చేసి విలువైన సర్కారు భూములను కాసులు ఇచ్చిన ప్రైవేటు వ్యక్తుల పేరిట మార్చేందుకు కూడా వెనకాడటంలేదు.
- జిల్లాలోని రెవెన్యూ విభాగంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూములతోపాటు చివరికి అటవీ భూములు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళుతున్నాయని, ఇందుకు అవినీతి రెవెన్యూ అధికారులే కారణమని గుర్తించిన కలెక్టరు ప్రక్షాళన దిశగా అడుగులు వేశారు.
- ఇందుకోసం అన్ని మండలాలపై దృష్టి పెట్టారు. ప్రజావిజ్ఞప్తుల దినంలో వచ్చిన ఫిర్యాదులపైనా ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టి కొందరి భరతం పట్టడం ప్రారంభించారు. సూళ్లూరుపేట తహశీల్దార్ శ్రీరాములు, వింజమూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మీరావలిలపై వేటు వేశారు.

ప్రతి పనికీ ఓ ధర

అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ అవినీతి ఊబిలో కూరుకుపోయింది. పేద, ధనిక అనే తేడా కూడా చూడటంలేదు. వారికి కావాల్సిందల్లా ఆమ్యామ్యాలు. భూములకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకొన్న రైతులకు నిర్ణీత వ్యవధిలో మంజూరు చేయాల్సి ఉంటుంది. కొందరు వీఆర్వోలు, ఆర్ఐలు, తహశీల్దార్‌లు ఏదో ఒక వంక పెట్టి కాలయాపన చేస్తూ కార్యాలయాలు, తమ ఇళ్ల చుట్టూ తిప్పుకుంటున్నారు. మధ్యవర్తుల ద్వారా కాసులు పుచ్చుకొని మరీ దస్త్రం కదిలిస్తున్నారు. ఇలా నెలల తరబడి తిప్పుకుంటుండడంతో కొందరు భరించలేక, వ్యయ, ప్రయాసలు తట్టుకోలేక చివరికి అనిశా అధికారులను ఆశ్రయిస్తున్నారు. శనివారం బాలాయపల్లి తహశీల్దారు వ్యవహారం కూడా ఇదే తరహాలో జరిగిందే.

ప్రైవేటు వ్యక్తులచే వసూళ్లు : అధికారులు చేతికి మట్టి అంటకుండా ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని వారి ద్వారా వసూళ్లు చేయిస్తున్నారు. ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మండలాలతోపాటు ఆర్థిక వనరులు, రియల్ ఎస్టేట్ బూమ్, ఇతర సౌకర్యాలున్న మండలాల్లో అత్యధికంగా అక్రమాలు జరుగుతున్నాయి. ప్రధానంగా నెల్లూరు, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కావలి, దగదర్తి, ఆత్మకూరు, వింజమూరు, మర్రిపాడు, రాపూరు, గూడూరు, చిల్లకూరు, వెంకటాచలం, మనుబోలు, నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ మండలాల్లోని రెవెన్యూ అధికారుల ఇష్టారాజ్యమైపోయింది. మధ్య వర్తులు అన్ని పనులు తామే చక్కబెట్టిస్తామని నమ్మబలికి అందినకాడికి గుంజుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహశీల్దార్‌కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తులు తిష్టవేసి ఉన్నారు.

నిదర్శనాలివిగో..!

- రాపూరు- కడప రైల్వేలైను ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం భూ సేకరణ చేపట్టింది. పారదర్శకంగా భూనిర్వాసితులకు పరిహారం పంపిణీ చేసేందుకు అధికారులు జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. అయితే అక్రమార్కులతో చేతులు కలిపిన అధికారులు బినామీలను జాబితాలో చేర్చారు. అందుకుగానూ పట్టాదారు పాసుపుస్తకాలను కూడా తయారు చేశారు. దీనిపై ఆరోపణలు రావడంతో దీనికి బాధ్యులైన అప్పట్లో సైదాపురం తహశీల్దార్‌గా విధులు నిర్వహించి రాపూరుకు బదిలీ అయిన తహశీల్దార్‌తోపాటు ఆర్ఐ, ఇద్దరు వీఆర్వోలపై జిల్లా పాలనాధికారి సస్పెన్షన్ వేటు వేశారు.
- మర్రిపాడులో ఒకే సర్వే నంబరులో దాదాపు 72 మంది పేరిట పట్టాలను మంజూరు చేస్తూ అక్రమాలకు పాల్పడిన తహశీల్దార్‌పై చర్యలకు ఉపక్రమించారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావడంతో సస్పెండయ్యారు.
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంగం తహశీల్దారును రెండు నెలల క్రితం కలెక్టరేట్‌కు సరెండర్ చేశారు.
- రాపూరులో అటవీ భూములకు పట్టాలు సృష్టించి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంతో ఓ తహశీల్దారు, ఓ ఆర్ఐ, మరో ఇద్దరు సిబ్బందినీ కలెక్టరు సస్పెండ్ చేయడం విదితమే.
- వింజమూరులోనూ ఓ తహశీల్దారు సుమారు 50 ఎకరాలకుపైగా కొందరు ప్రైవేటు వ్యక్తులపేరిట పట్టాలు సృష్టించి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడడంతో వేటు పడింది.
- మూడు రోజుల క్రితం కలిగిరి తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జ్యోతి అనే మహిళ పట్టాదారు పాసు పుస్తకాల్లో మార్పులు, చేర్పులు చేసి అక్రమాలకు పాల్పడ్డట్టు నిర్ధారణ కావడంతో ఆమెను కలెక్టరు సస్పెండ్ చేశారు.

భళా ..చెంచయ్యా!

(మొదటిపేజీ తరువాయి) రూ. 10 వేలు ఇచ్చేటట్లు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ స్థాయిలో డబ్బు ఇచ్చే ఆర్థిక స్థోమతలేని బాధితుడు అనిశాను ఆశ్రయించారు. మధ్యాహ్నం తన వద్దనున్న రూ. 30 వేలు తహశీల్దారుకు అందించిన వెంటనే అధికారులు కార్యాలయంలోకి ప్రవేశించి వల వేశారు. నెల్లూరు అనిశా డీఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి, సీఐలు శ్రీహరి, శివకుమార్‌రెడ్డి, సిబ్బంది మాటు వేసి పథకం ప్రకారం అదుపులోకి తీసుకున్నారు.

అనిశా అధికారులు ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ అధికారులు చెప్పిన సమాధానాలకు విస్తుపోయారు. లంచం తీసుకుని పట్టుబడ్డ రాంబాబు గదిలోని దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉప తహశీల్దారు అఫ్జల్‌ఖాన్ గదిలోకి వచ్చిన డీఎస్పీ రెవెన్యూపరమైన దస్త్రాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ తాను ఇటీవల బదిలీపై వచ్చానని , దస్త్రాలు సరిగా తెలీదని సమాధానం చెప్పారు. డీఎస్పీ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ తీరు బాగాలేదు. ఇలా వ్యవహరిస్తే అందరూ సస్పెండవుతారు'అని హెచ్చరించారు. అనంతరం డీఎస్పీను విలేకరులు ప్రశ్నించగా గొట్టికాడుకు చెందిన గిరిజన రైతు పట్టాదారు పుస్తకం కావాలని తహశీల్దారు వద్దకు వస్తే అందుకు రూ. 50 వేలు కావాలని డిమాండు చేశారన్నారు. రూ.40 వేలకు ఒప్పందం చేసుకుని ముందుగా రూ. 30 వేలు ఇవ్వడం జరిగిందని వివరించారు. పుస్తకం సిద్ధమయ్యాక మిగతా రూ. 10 ఇచ్చేటట్లు రైతు వద్ద అంగీకారంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో ఒక సారి పట్టాదారు పుస్తకానికి మీ-సేవలో దరఖాస్తు చేసుకున్నా జాప్యం చేశారని, రెండోసారి చేసుకున్న దరఖాస్తుకు లంచం డిమాండు చేసినట్లు బాధితుడు అనిశాకు ఫిర్యాదు చేశారు. ఈ లంచం డిమాండులో కేవలం తహశీల్దారు మాత్రమే ఉన్నట్లు బాధితుడు వివరించారు. ఆయనపై మాత్రమే చర్యలకు ఉపక్రమించినట్లు అనిశావర్గాలు చెబుతున్నాయి. స్థానికంగా అందుబాటులో ఉన్న మిగతా అధికారులు అనిశాకు సరైన దస్త్రాలను ఇవ్వలేకపోవడంతోపాటుతగిన వివరాలను కూడా చెప్పకపోవడంపై ఇక్కడి రెవెన్యూ శాఖ పనితీరుపై శాఖాపరమైన విచారణ కోసం ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు డీఎస్పీ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు.

గొల్లపల్లిలో మాటు వేసిన అనిశా : గొల్లపల్లి(గూడూరు గ్రామీణం) : గూడూరు మండలం గొల్లపల్లి గ్రామంలోని ఓ భోజనశాల ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం అనిశా అధికారులు మాటు వేశారు. బాలాయపల్లి మండల తహశీల్దార్ రాంబాబు బాలాయపల్లిలో పనులు చూసుకుని భోజనం కోసం గొల్లపల్లికి వచ్చారు. అప్పటికే ఆయన బాలాయపల్లి మండలంలోని గొట్టికాడు గ్రామానికి చెందిన రైతు చెంచయ్యను అక్కడికి రావాలని సూచించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం సమయంలో తహశీల్దార్ రాంబాబుతోపాటు కొందరు వచ్చారు. అప్పటికే రైతు చెంచయ్య వచ్చి ఉన్నారు. అనంతరం భోజనం అయిన ఆ ప్రాంతంలోనే రైతు తన చేతిలో ఉన్న నగదును తహశీల్దార్‌కు ఇచ్చారు. అప్పటికే ఆ పరిసర ప్రాంతాల్లో మాటు వేసి ఉన్న అనిశా డీఎస్పీ పరమేశ్వరరెడ్డి, అధికారులు తహశీల్దారును పట్టుకున్నారు. ఆయన వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకుని బాలాయపల్లి కార్యాలయానికి తీసుకెళ్లారు.



ఉప తహశీల్దారు కార్యాలయంలో దస్త్రాలను పరిశీలిస్తున్న అనిశా డీఎస్పీ

తహశీల్దారు ఇంటి వద్ద అనిశా అధికారులు

వెంకటగిరి : బాలాయపల్లి తహశీల్దారు రాంబాబు వెంకటగిరిలోని ఉపాధ్యాయనగర్‌లో నివసిస్తున్నారు. ఆయన ఇంటిని తనిఖీ చేసేందుకు అనిశా ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గుర్తించారు. తహశీల్దారు కుమారుడు తిరుపతిలో ఎంబీబీఎస్ చదువుతున్నారు. అతని వద్దకు తహశీల్దారు సతీమణి వెళ్లడంతో సమాచారం అందించి ఆమె కోసం వేచి ఉన్నారు. రాత్రి వరకు ఆమె రాకపోవడంతో ఇంటికి తాళం వేసి సీజ్ చేశారు. ఆదివారం వచ్చి తనిఖీ చేస్తామని ఇన్‌స్పెక్టర్ శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డ్వామా అధికారి ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాలాయపల్లి తహశీల్దారు ఇంటి వద్ద అనిశా అధికారులు

ప్రతిభ

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు “పరిశీలన, విశ్లేషణ.” సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. ‘బాటనీ’ అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

గణనాథుని వైభవం చూతము రారండి!

వినాయకచవితి వేడుకలు వేడుకగా ప్రారంభమయ్యాయి. యువకులు వీధివీధినా గణనాథులను కొలువుదీర్చారు. ఒక్కో చోట ఒక్కో రూపంలో బొజ్జగణపయ్యను తీర్చిదిద్దారు. మందిరాలు ఏర్పాటుచేసి విద్యుత్తు దీప కాంతుల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. జిల్లా అంతటా విగ్రహాలు కొలువయ్యాయి. రాత్రికి సంబరాలు చేశారు. వీధుల్లో కొలువైన గణనాథులను తిలకించేందుకు ప్రజలు పోటెత్తారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులో పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటుచేశారు. అలాగే కావలి, ఆత్మకూరు, వెంకటగిరి, ఉదయగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట పట్టణాల్లో సంబరాలు అంబరాన్ని తాకాయి. – న్యూస్‌టుడే బృందం



ఆత్మకూరు: పంటవీధిలో ప్రత్యేక అలంకరణ



వీఆర్ కూడలిలో నేస్తం ఫౌండేషన్ ఏర్పాటుచేసిన మట్టితో చేసిన గణనాథుడు



నెల్లూరు : సంతపేట కామాక్షినగర్‌లో మిత్రమండలి వినాయకుడు



కావలి నవోదయ వస్త్ర దుకాణాల సముదాయంలో విద్యుత్తు దీపాలంకరణ



కాపువీధిలో మిత్రమండలి ఏర్పాటుచేసిన గణనాథుడికి పూజలు



శివాజీకూడలి



కనకమహల్ : చెరుకు గడలతో రూపం





పొదలకూరు: యాదవ వీధిలో చేయిపై.. వింజమూరు: గోనుగుంట రామయ్య కల్యాణ మండపంలో ఆకట్టుకుంటున్న వినాయకుడు



లక్ష్మీపురం కిన్నెరప్రసాద్ మిత్రమండలి గణనాథుడు



నర్తకి కూడలి









నెల్లూరు : అరుణాచలం వీధి, వెంగమాంబ కూడలిలో గణనాథులు.. నాయుడుపేట: పిల్లారిగుడి వీధిలో ప్రత్యేక అలంకరణ.. వెంకటగిరి: తొలిమిట్టలో శనగకాయలతో లంబోదరుడు